782) కాంభోజి

ప॥ దయజూడవయ్యా తతిగాని మొక్కేము। ప్రియురాండ్లము నినుబెండ్లాడితిమి ॥

చ॥ చలములు నీతో సాదించేమా। వలచిన వారము వనితలము।
బలుములు నీతో బచరించేమా। కొలిచినవారము గోలలము ॥

చ॥ పెనగుచు నీతో బిగిసేమా నీ-। ననుపుల వారము నాతులము।
పనివడి నేరమి పైవేసేమా। చనవరివారము సాదులము ॥

చ॥ యీవేళ గూడితి మెలయించేమా। దేవుళ్ళము నీ తెఱవలము।
శ్రీవేంకటేశ్వర చెలగి నగేమా। బూవపువారము భోగులము ॥